"ఎవరా అమ్మాయి?" గుమ్మంలోకి అడుగు పెట్టగానే అడిగింది సావిత్రి.

నాకేం అర్థం కాలేదు. మొహం చిట్లించి— "ఏ అమ్మాయి?" అన్నాను.

"అయితే మీకు కనిపించలేదా? ఇప్పుడే బయటకు వెళ్ళింది. ఎవరో నాకు తెలియదు. గంట క్రితం వచ్చింది—మీరు ఉన్నారా అంటూ. లేరని చెప్పాను. ఒక గంటలో రావచ్చునని చెబితే ఇప్పటిదాకా కూర్చుని, మళ్ళీ వస్తానని వెళ్ళిపోయింది. మీకు ఎదురు పడిందేమోనని అడిగాను."

సావిత్రి మాటలు నాకు ఆశ్చర్యం కలిగించాయి. నా కోసం వచ్చిన అమ్మాయి ఎవరు? పాంటు, షర్టు విప్పకుండా అలాగే కుర్చీలో కూలబడి చాలా తీవ్రంగా ఆలోచించాను.

"ఇంతకూ వచ్చిన అమ్మాయికి పెళ్ళి అయిందా, కాలేదా?"

"అయినట్టుగానే ఉంది."

పెళ్ళయినవాళ్ళు నాకోసం ఎవరూ వచ్చేవాళ్ళు




# మనసులో లేనిది మాటలో ఉన్నది

- ప్రతాప రవిశంకర్

నాకు తెలిసి లేరు. నే నిలా తలబద్దలు కొట్టుకుంటున్నప్పుడే శ్రీమతే అన్నది— "ఎందుకూ ? మళ్ళీ వస్తానన్నదికదా ?" అని.

అయినా నా ఆలోచన ఆగలేదు.

ఆ రోజు ఆదివారం కాబట్టి కాలేజీ లేదు. అందుకే ఉదయమే ఎనిమిది గంటలప్పుడు ఇంట్లోనించి బయటపడి పది గంటలకు చేరుకుంటే సావిత్రి నా కీ వార్త చెప్పి ఆలోచనలో పడేసింది.

ఇంకో పది నిమిషాలు గడిచేసరికి నేను ఆ అమ్మాయి గురించి ఆలోచించవలసిన అవసరమే లేకుండా పోయింది.

ఆ అమ్మాయే వచ్చింది.

"నువ్వా?!" అన్నాను అఖిల లోపలికి వస్తూంటే.

"అవును, మాస్టారూ" అన్నది చిన్నగా నవ్వి.

"చంపేశావు ! ఎవరో అమ్మాయి వచ్చిందని సావిత్రి చెబితే ఇప్పటి వరకూ ఆలోచించి మెదడు పాడు చేసుకున్నాను. కూర్చో" అన్నాను.

నా ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చున్నది అఖిల.

నా మాటలు విని సావిత్రి వంట గదిలోనించి బయటికి వచ్చింది.

"ఈ అమ్మాయి నా స్టూడెంటు—అఖిల." సావిత్రికి పరిచయం చేశాను.

"నువ్వెవరో సావిత్రికి చెప్పవచ్చుగదా?" అఖిలను అడిగాను.

"చెబితే థ్రిల్ ఉండదు. అందుకే చెప్పలేదు."

"పెళ్ళయినా నీలో అంతగా మార్పు లేదు."

"నాలో లేదు. అది నా అదృష్టం. కాని, మీ స్టూడెంటు రాజశేఖరంగారు పూర్తిగా మారిపోయారు."

నవ్వు వచ్చింది. ఆ రాజశేఖరంగారు ఎవరో కాదు. అఖిల భర్త. అతను, అఖిల ఒకటే క్లాసు.

"అంటే?"

"ఇంతకూ నేను మీ దగ్గరకు ఎందుకు వచ్చానుకుంటున్నారు, మాస్టారూ?"

"ఎందుకు?"

"మిమ్మల్ని చూసిపోదామని కాదు. మీ స్టూడెంటు రాజశేఖరానికి కొంచెం బ్రెయిన్ వాష్ చెయ్యమని చెప్పటానికి." కర్చీఫ్‌తో మొహం తుడుచుకుంటూ అన్న దామె.

" నీ మాటలు చిత్రంగా ఉన్నాయి. ఇప్పు డేమయింది?" గభాల్న అడిగాను.

అఖిల మొహం అదోలా ఉంది. పెళ్ళికి ముందు ఉన్న చురుకుదనం ఇప్పుడు లేదు. ఏదో విషయాన్ని గురించి తీవ్రంగా బాధపడుతున్న దానిలా ఉంది.

సావిత్రి మా ఇద్దర్నీ చూస్తూ బొమ్మలా అక్కడే నిలబడిపోయింది.

"చెప్పు—అసలేం జరిగింది?" మళ్ళీ అడిగాను.

అఖిల సావిత్రికేసి చూసి, "ఇలాంటి విషయాలు మీరు వినటం బాగుండదేమో? అందుకే మనం ఇద్దరం అలా బయటికి వెళదాం, మాస్టారూ" అన్నది.

సావిత్రికి అప్పుడు ఏమనాలో తోచలేదు. నాకుకూడా. కాని, అలా సావిత్రిని వదిలి అఖిలతో బయటికి వెళ్ళటం ఎందుకో నాకు నచ్చలేదు.

"ఫర్వాలేదు. సావిత్రి ఏమీ అనుకోదు. నీకు నేనెంతో, సావిత్రి కూడా అంతే" అన్నాను కొంచెం సేపు ఆగి.

"నేను మంచిదాన్ని కాదుట."

పిడుగు పడినట్లనిపించింది. అఖిల కళ్ళలోకి చూశాను, నమ్మలేనట్టుగా. ఆమె తల దించుకుంది.

సావిత్రి కూడా ఆశ్చర్యంగా చూసింది అఖిలను. నిమిషం తరవాత తల ఎత్తి నన్ను చూసింది అఖిల. ఆ క్షణంలో ఆమె చూపులు చాలా దీనంగా ఉన్నాయి.

"అతనికి నోరెలా వచ్చింది నిన్నిలా అనటానికి?" కోపంగా, అసహ్యంగా అన్నాను.

అఖిల మాట్లాడలేదు.

రాజశేఖరం అఖిల గురించి ఇలా అన్నాడంటే నాకు నమ్మశక్యంగా అనిపించలేదు. ఎందుకంటే రాజశేఖరం అఖిలను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. ఇద్దరి కులాలు వేరని రాజశేఖరం తల్లి ఒప్పుకోనప్పుడు వాళ్ళ పెళ్ళిని నేను జరిపించాను. పెళ్ళి అయి కూడా ఇంకా రెండేళ్ళు నిండలేదు. ఆరు నెలల క్రితమే రాజశేఖరానికి ఒక గవర్నమెంటు ఆఫీసులో ఉద్యోగం వచ్చింది హైదరాబాదులో.

అఖిలను పెళ్ళి చేసుకోకముందు రాజశేఖరం మనసులో ఎటువంటి అపోహలు లేవు. ఆ విషయం నాకు బాగా తెలుసు. ఒకవేళ ఉండి ఉంటే అతను అఖిలను పెళ్ళి చేసుకునేవాడు కాదు. మరి ఇప్పుడేమొచ్చింది?



## మిస్-మిసెస్

మావా డొకడు స్కూలు టీచర్ని తప్ప వేరెవర్నీ పెళ్ళి చేసుకోనని భీష్మించుకున్నాడు. స్నేహితులం చాలావరకు చెప్పి చూశాం. మంచి మంచి సంబంధాలు వదులుకుని టీచర్ని పెళ్ళాడతానంటా వేమిటి, నీకేం పిచ్చి పట్టలేదు గదా అన్నాం.

"స్కూలు టీచరైతే ఒక ప్రశ్న వేసి, సమాధానం చెప్పేవరకు ఆగుతుంది. మిగతవాళ్ళు సమాధానం చెప్పకుండానే ప్రశ్న మీద ప్రశ్న వేస్తుంటారు" అని వాడి సమాధానం.

"ఎన్నాళ్ళనుంచి ఇలా అనడం?" అడిగాను.

"నెలరోజులనించి."

"ఏమంటాడు?"

"ఏం చెప్పేది? నెల రోజుల క్రితం వరకూ నా సంసారం బాగానే ఉంది. ఆ తరవాతే ఆయనలో ఈ అనుమాన పిశాచం చోటు చేసుకుంది. నాతో ముభావంగా ఉండటం మొదలు పెట్టాడు. కారణం ఏమిటని అడిగితే చెప్పలేదు. ఎంతో అడిగిన తరవాత ఈ విషయం చెప్పాడు. నేను అందంగా ఉంటానని కాలేజీలో చదివేటప్పుడు నా చుట్టూ చాలామంది మగవాళ్ళు తిరిగేవాళ్ళట. కొంతమంది ప్రేమలేఖలు కూడా వ్రాశారట. నేను కూడా కొంతమందికి తిరిగి ఉత్తరాలు వ్రాసే ఉంటానని, కొంతమందితో తిరిగి ఉంటానని ఆయన అనుమానం. నన్ను చేసుకున్నందుకు ఇప్పుడా మహానుభావుడు తెగ కుమిలిపోతున్నాడట !" హేళనగా అన్నది.

ఆలోచించలేక నాకు తలనొప్పి మొదలయింది. సావిత్రిని కాఫీచేసి తీసుకు రమ్మన్నాను. లోపలికి వెళ్ళిం దామె.

"ఇది చాలా అసహజంగా ఉంది, అఖిలా! రాజశేఖరం నిజంగా మంచివాడు. అతని గురించి నీకు కూడా బాగానే తెలుసు. ఒకరి నొకరు అర్థం చేసుకునే పెళ్ళి చేసుకున్నారు. అలాంటప్పుడు హటాత్తుగా అతనిలో ఈ ఆలోచన ఎలా చోటు చేసుకుంది? నాకేమీ అర్థం కావటం లేదు."

"నాకూ అర్థం కాలేదు. ఒకటిమాత్రం నిజం. ఆయన ఇలా ప్రతి క్షణమూ అనుమానిస్తూంటే నేను అతనితో కాపురం చెయ్యలేను. మా ఇద్దరి పెళ్ళి జరిపించింది మీరే కాబట్టి మిమ్మల్ని కలుసుకుని మాట్లాడి తరవాత అతని విషయం తేల్చుకోవాలనుకున్నాను. అందుకే మీ దగ్గరికి వచ్చాను. నన్నేం చెయ్యమంటారో మీరే చెప్పండి, మాస్టారూ!"

మౌనం వహించాను.

రాజశేఖరం గురించే నా ఆలోచనలు. ఇందులో ఏదో ఉంది. నిజానికి అతను అఖిలను అనుమానించటానికి తగిన ఆధారాలు ఏమీలేవు. అయినా అతను ఆమెను ఇలా బాధపెడుతున్నాడంటే ఇందుకు కారణం ఏమిటి?

సావిత్రి రెండు గ్లాసులతో కాఫీ తీసుకు వచ్చింది. ఇద్దరం తీసుకున్నాము.

అక్కడే ఉన్న మరొక కుర్చీలో కూర్చున్నది సావిత్రి.

ఒక నిమిషం ఆగి, "మగవాళ్ళందరూ ఇంతే" అన్నది సావిత్రి.

వెంటనే నవ్వింది అఖిల. "కొంపదీసి మాస్టారు కూడా మిమ్మల్ని..." అని ఆగిపోయింది.

"నేనా ? !" అన్నాను తడబడుతూ.

"ఏమో ? ఎవరు చెప్పగలరు?" అన్నది సావిత్రి.

"తప్పు. మాస్టారు అలాంటి మనిషి కాదు" అన్నది అఖిల.

"అదృష్టవంతురాల్ని."

"ఎటువచ్చీ నాదే దురదృష్టం. మీకు తెలియదు

కదా? మాస్టారికి మా గురించి అంతా తెలుసు. రాజశేఖరానికి నేనంటే ప్రాణం. నామీద ఎంతో నమ్మకం. తనే తన ఫ్రెండ్సందరినీ తీసుకు వచ్చి నాకు పరిచయం చేసేవాడు పేరు పేరునా. ఒక్కోసారి మేమందరం కలిసి సినిమాలకు, పిక్‌నిక్‌లకు వెళ్ళేవాళ్ళం. కలిసి పేకాడేవాళ్ళం. అతను కొంచెం కూడా ఫీలయ్యేవాడు కాదు. మరి, అలాంటి మనిషి ఎందుకిలా తయారయ్యాడో తెలియక చస్తున్నాను. అందుకే ఇక్కడికి పరిగెత్తుకుని వచ్చాను. ఒక్కసారి మీరు రండి, మాస్టారూ! ఆ హీరోగారికి బ్రెయిన్ వాష్ చెయ్యండి. ఏదయినా మార్పు వస్తుందేమో చూద్దాం."

నా ఆలోచనలు ఒకదారికి వచ్చాయి. నాకు సైకాలజీ సబ్జెక్టుతో కూడా టచ్ ఉండటంవల్ల రాజశేఖరం హటాత్తుగా ఇలా మారిపోవటానికి కారణం ఏమై ఉంటుందో వూహించగలిగాను. కాని, అది నిర్ధారణగా చెప్పలేను. అందుకే అఖిలకు నేనేమీ చెప్పలేదు.

"అలాగే, అఖిలా! ఈ రోజు సాయంత్రం బస్సుకు మనం ఇద్దరం హైదరాబాదు బయలు దేరుదాం. నువ్వు అనవసరంగా వర్రీ కాకు. రాజశేఖరం నిన్ను మనస్ఫూర్తిగా అనుమానిస్తున్నాడని నేను అనుకోవటం లేదు. మీ ఇద్దరినీ ఒకటిచేసే భారం నాది" అన్నాను నవ్వుతూ.

మెరిసే కళ్ళతో చూసింది అఖిల.

* * * *

"నమస్కారం, మాస్టారూ!" అన్నాడు రాజశేఖరం, నన్ను చూడగానే ఆశ్చర్యపోయి.

"బాగున్నావా?"

"ఆ."

అఖిల లోపలికి వెళ్ళిపోయింది.

"ఎలా ఉంది ఉద్యోగం?"

"బాగానే ఉంది."

రాజశేఖరం గిల్టీగా ఫీలవుతున్నాడు. అతను సూటిగా నా మొహంలోకి చూసి మాట్లాడటం లేదు. అతని విషయం కొంతవరకు నాకు అర్థమయిపోయింది. అఖిల నాతో అన్ని విషయాలూ చెప్పి ఉంటుందని అతను గ్రహించినట్లు ఉన్నాడు.

"ఒక ముఖ్యమయిన పనిమీద ఈ వూరికి బయలుదేరాను. బస్సు డిపోలో అఖిల కలిసింది. అందుకని బస్సు దిగగానే ఇక్కడికే వచ్చేశాను. వూ. ఏమిటీ విశేషాలు?"

"ఏమున్నాయి, మాస్టారూ! అంతా మామూలే" అన్నాడు చిన్నగా నవ్వి.

మే మిద్దరం ఏవో విషయాల గురించి మాట్లాడుతూ ఉంటే అఖిల కాఫీ తీసుకువచ్చి ఇచ్చింది. తాగాను.

ఆ తరవాత స్నానం చేశాను.

తొమ్మిది గంటలప్పుడు భోజనం చేసి ఆఫీసుకు బయలుదేరాడు రాజశేఖరం.

"సాయంత్రం ఎన్ని గంటలకు వస్తావోయ్?" అడిగాను.

"ఆరుగంటలకు, మాస్టారూ! ఇంట్లోనే ఉండండి. సినిమాకు వెళదాం" అని వెళ్ళిపోయాడు.

నవ్వుకున్నాను.

రాజశేఖరానికి నేనంటే మంచి అభిమానం ఉంది. కాని, మనసులో గిల్టీగా ఫీలవుతూ ఉండడంచేత సరిగ్గా మాట్లాడ లేకపోతున్నాడు.

అతను వెళ్ళగానే— "మీరు అడగలేదేం, మాస్టారూ?" అన్నది అఖిల.

"అప్పుడేనా! అడగటానికి ముందు చిన్న పరిశోధన ఉంది. ఆ తరవాత అడగటం" అన్నాను.

"ఏమి టా పరిశోధన?"

"ఇప్పుడు కాదు. తరవాత చెబుతాను."

"భోజనం చేస్తున్నప్పుడు ఆయన ఏమన్నాడో తెలుసా?"

"ఏమన్నాడు?"

"మాస్టారికి ఏం చెప్పావు? అన్నాడు.

"నాకు తెలుసు—భయపడుతున్నాడు నేను అడుగుతానేమోనని. నిజంగా నిన్ను అనుమానిస్తున్నవాడయితే భయపడటం దేనికి?"

"ఏమో!"

"అక్కడే ఏదో ఉంది" అన్నాను నవ్వి.

భోజనం చేసి సాయంత్రం వరకు నిద్ర పోయాను.

సాయంత్రం అయిదున్నరకు రాజశేఖరం పని చేసే ఆఫీసుకు బయలుదేరాను.

"ఇప్పుడు బయలుదేరారేమిటి? ఆయన ఆరు గంటలకు వస్తానని చెప్పారుకదా?" అన్నది అఖిల.

"పనుంది. ఏడున్నరకు వస్తాను" అని, ఆ ఇంట్లోనించి బయటపడ్డాను.

* * *

ఏడున్నరకు వస్తానని చెప్పానే కానీ, ఇంటికి వచ్చేసరికి ఎనిమిది గంటలయింది.

రాజశేఖరం ఇంట్లోనే ఉన్నాడు, ఏదో నవల చదువుకుంటూ.

నన్ను చూడగానే— "ఎక్కడికి వెళ్ళారు, మాస్టారూ?" అన్నాడు.

"కొంచెం పనుండి వెళ్ళాను" అన్నాను.

అఖిల కూడా అక్కడే కూర్చుని ఏదో వార పత్రిక తిరగేస్తూంది.

వాళ్ళ దగ్గరే నేనూ కూర్చుని, "నా ఆలోచన నిజమే, అఖిలా! రాజశేఖరం నిన్ను మనస్ఫూర్తిగా అనుమానించటం లేదు" అన్నాను హటాత్తుగా.

బాంబు పేలినట్లు ఉలిక్కిపడ్డాడు రాజశేఖరం.

"నిజమా?!" అన్నది అఖిల.

"అవును. ముమ్మాటికీ నిజం. రాజశేఖరానికి నీమీద ఇదివరకటి నమ్మకమే ఉన్నది. అతను నిన్ను అనుమానించటం అంతా అబద్ధం!"

"ఇందుకు కారణం ఏమిటి?" గబుక్కున అడిగింది.

"కారణం ఇక్కడ చెప్పటం బాగుండదు. కాని, చెప్పకుండా దాచటానికి వీల్లేదు. సరే. చెబుతాను. తరవాత నువ్వు రాజశేఖరాన్ని చిత్రహింస చెయ్యకు. ప్రతి మగవాడికీ ఈ బలహీనత అంతో ఇంతో ఉండక తప్పదు. అంతే కాదు. ఆ బలహీనతను అవతలి మనుషులు రెచ్చకొడితే ఇక దానికి తిరుగులేదు. ఈ విషయం నీకు బాధ కలిగించవచ్చు. రాజశేఖరం తన ఆఫీసులో నెలరోజుల క్రితం కొత్తగా చేరిన లేడీ టైపిస్టు వలలో చిక్కుకున్నాడు. ఆమెను పెళ్ళిచేసుకుంటానని నమ్మ బలికాడట. ఇక్కడికి రాగానే హీరోలా ఉండే మన రాజశేఖరానికి వల విసిరింది. ఇరుక్కున్నాడు. ఏదో ఒకరోజు నీకు ఈ విషయం తెలియక తప్పదు. అప్పుడు నువ్వు ఇతన్ని దులిపెయ్యకా తప్పదు. నువ్వు అతన్ని గొడవ చెయ్యకుండా ఉండాలంటే నీ నోరు మూయించాలి. అందుకే ఈ ప్లాను ఆలోచించాడు. నిన్ను అతను మంచి దానివికాదని అనుమానిస్తున్నట్లుగా చెప్పాడు. ఆ తరవాత అతని విషయం నీకు తెలిసినా, నువ్వు ఏమీ మాట్లాడలేవని రాజశేఖరం ఉద్దేశం. ఒకవేళ అడిగితే—'నువ్వు మంచిదానివి కాదు కాబట్టే నేనిలా తిరుగుతున్నా'నని చెబుతాడు. ఇదీ రాజశేఖరం ప్లాను. అంతేకదా?" అన్నాను రాజశేఖరాన్ని.



## అల్ప బుద్ధి

ఒకతను లైటు స్తంభం దగ్గర తెగ సీరియస్‌గా వెతుకుతున్నాడు. దారిన పోయే దానయ్య అడిగాడు:

"ఏమిటి, బాబూ, వెతుకుతున్నారు?"

"నా ఉంగరం ఎక్కడో పడిపోయింది."

"ఎక్కడో పడిపోతే ఇక్కడా వెతకడం?"

"మరి అక్కడ చీకటిగా ఉంది. వెలుతురులో వెతక్క, చీకట్లో వెతుకుతారా, తెలివి తక్కువగా" అని విసుక్కున్నాడు.

అతని మొహం నల్లగా మాడిపోయింది. తల వంచుకున్నాడు.

రాజశేఖరాన్ని ఆశ్చర్యంగా చూసింది అఖిల.

"మీ మనసులో ఇలాంటి ఆలోచనలున్నాయా, సార్!" అన్నది అతన్ని.

అతను మాట్లాడలేదు. ఆ తరవాత చిన్నగా— "క్షమించు, అఖిలా!" అన్నాడు గొణుగుతున్నట్లు.

"క్షమాపణలు ఎందుకోయ్, రాజశేఖరం? బుద్ధి కొంచెం దారిలో ఉంచితే ఈ అవసరం రాదు. లేని పోని భ్రమలకు లోనయి సుఖమైన సంసారాన్ని పాడు చేసుకోకు" అన్నాను.

"అలా చెప్పండి" అన్నది అఖిల.

"వచ్చిన పని అయింది. ఇక నే వెళతాను ఈ రాత్రి బస్సుకు" అన్నాను.

"ఈ రాత్రి బస్సుకు వెళతారా, మాస్టారూ? మీరు చేసిన ఈ సహాయానికి ఒకరోజు ఆతిథ్యం చాలదు. మళ్ళీ మా పెళ్ళి చేసినట్టే లెక్క. రేపు నేను గ్రాండ్ పార్టీ ఇస్తాను. రేపు కూడా ఉండక తప్పదు" అన్నది అఖిల.

"ప్లీజ్ మాస్టారూ!" అన్నాడు రాజశేఖరం అర్థిస్తున్నట్లు.

★